- నేడు 'స్పాడెక్స్' ప్రయోగానికి ఇస్రో రెడీ
- అవినీతి నిర్మూలనకు చైనాలో 200కుపైగా జైళ్లు
- హెచ్1బీకి నేనెప్పుడూ అనుకూలమే: ట్రంప్
- నేడు తిరిగి తెరుచుకోనున్న శబరిమల ఆలయం
- ప్రైవేట్ బ్యాంకుల్లో తగ్గుతున్న ఉద్యోగులు

-లోపలి పేజీల్లో...

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 30.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 185 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య

సోమవారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం తిథి: అమావాస్య తెల్లవారుజామున 3-56 వరకు. నక్షత్రం: మూల రాత్రి 11-57 వరకు. వర్జ్యం: రాత్రి 10-19 నుంచి రాత్రి 11-59 వరకు. రాహుకాలం: ఉదయం 8-09 నుంచి ఉదయం 9-32 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-25 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-53 నుంచి పగలు 3-38 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-23 నుంచి రాత్రి 7-02 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- ఒంటికాలిపై నిరసన



రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, రైతులకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి రైతులు

# కుటుంబంలో ఒక్కరికే.. రైతు భరోసా?



రైతుబంధు రెండు సీజన్లకు అందలేదు. రుణమాఫీ అరకొరగానే ముగించేశారు. బోనస్ నాల్గోవంతు సన్నాలకైనా దక్కలేదు. ఈ మూడు సంఘటనలతో కాంగ్రెస్ చెప్తున్న మాటలకు, చేతలకూ మధ్య పొంతన లేదని తేలిపోయింది. దీంతో సంక్రాంతి నుంచి రైతుభరోసా అని సర్కార్ చెప్తున్నా రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఎన్ని కొర్రీలు పెడ్తారోనని, ఇంకెంత కోత విధిస్తారోనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబంలో ఒక్కరికే.. అదికూడా ఏడెకరాలకే రైతుభరోసా ఇస్తారన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది.

**ఇంట్లో ఎంతమంది రైతులున్నా 7 ఎకరాలకే!**

- తండ్రి విచక్షణ మేరకు పిల్లలకు వాటాల పంపకం
- అదే జరిగితే 20 లక్షల మందికి మొండిచెయ్యి!
- పంట రకాన్ని బట్టి పెట్టుబడి సాయానికి యోచన
- కోత మార్గాలపై దృష్టి సారించిన కాంగ్రెస్ సర్కార్
- నాడు రైతుల పట్ల మానవీయత చాటుకున్న కేసీఆర్
- నేడు నిర్దయగా ఆలోచిస్తున్న కాంగ్రెస్ సర్కార్
- రుణమాఫీ అనుభవంతో రైతాంగంలో ఆందోళన

**ఆర్థిక ఇబ్బందులున్నయ్!**

అయినా భరోసా ఇస్తం: డిప్యూటీ సీఎం భట్టి

విధివిధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. ఒక్కరికి మాత్రమే పంట పెట్టుబడి సాయం ఇవ్వాలని, లేదా కుటుంబ పెద్ద విచక్షణ మేరకు ఏడు ఎకరాలకు మించకుండా కుటుంబ సభ్యులకు సాయం అందించాలని ప్రభుత్వం సూచనప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. రైతు భరోసా కింద ఒక కుటుంబంలో గరిష్ఠంగా ఏడు ఎకరాల సీలింగ్ విధించాలని నిర్ణయించినట్టు తెలిసింది. సీజన్ల › 2వ పేజీలో

మూడు గంటలకో రేప్.. ఐదు గంటలకో కిడ్నాప్..
ఏడు గంటలకో హత్య.. రాష్ట్రంలో సగటున నమోదవుతున్న నేరాలివి.

నిరుటితో పోలిస్తే ఈ ఏడాది తెలంగాణలో నేరాల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు నేరగాళ్లకు శిక్షలు విధించే రేటు తగ్గిపోయింది. శాంతి భద్రతల పర్యవేక్షణా వైఫల్యం, తక్షణం ఆదేశాలిచ్చే వ్యవస్థ లోపించడంతో క్రైమ్‌రేటు దారుణంగా పెరిగింది. దొంగతనాలు, దోపిడీలు సగటున గంటకు ఏడు చొప్పున చోటుచేసుకుంటున్నాయి. శాంతిభద్రతల వ్యవస్థ గాడి తప్పిందనేందుకు ప్రభుత్వ గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# 3 గంటలకో రేప్ 5 గంటలకో కిడ్నాప్

- రాష్ట్రంలో ఏడాదిలో భారీగా పెరిగిన నేరాల సంఖ్య
- తీవ్రమైన నేరాలు నిరుటికన్నా 22.53 శాతం వృద్ధి
- పేట్రేగిపోయిన దొంగలు.. భారీగా పెరిగిన దోపిడీలు
- మహిళలు, దళిత, గిరిజనులపై తీవ్రమైన దాడులు
- శిక్షలు పడిన కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుదల
- రాష్ట్ర వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేసిన డీజీపీ



రాష్ట్రంలో పెరిగిన క్రైం రేట్ 9.87%

రేప్ కేసుల్లో పెరుగుదల 28.94%

ఎస్సీ/ఎస్టీలపై పెరిగిన నేరాలు 20.24%

వివిధ కేసుల్లో శిక్షల రేటు -27.67%

వివిధ రకాల దోపిడీల్లో పెరుగుదల: 33.65%

DIAL 100 రెస్పాన్స్ టైం 15 నిమిషాలు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో క్రైం రేట్ దారుణంగా పెరిగింది. తీవ్రమైన నేరాలు నిరుటి కంటే ఈ ఏడాది అత్యధికంగా 22.53శాతం పెరిగాయి. అంతర్రాష్ట్ర దొంగలు రాష్ట్రంలో తిష్టవేశారని పోలీసులను, ప్రభుత్వాన్ని మీడియా జాగృత పర్చినా.. క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్రంలో సగటున ప్రతి రోజూ 78 చొప్పున వివిధ రకాల దొంగతనాలు జరుగుతున్నాయి. ఇక ఈ ఏడాది రాష్ట్రంలో కిరాయి హత్యల సంఖ్య భారీగా పెరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ › 8వ పేజీలో

# ఆడపిల్లలకు భద్రతనివ్వని సర్కారిది!

- బాలికలపై లైంగికదాడులు సిగ్గుచేటు
- నేరాల్లో 82% మహిళలపై అఘాయిత్యాలే
- పోలీస్ రెస్పాన్స్ టైమ్ తగ్గడం ఆందోళనకరం
- కాంగ్రెస్ సర్కార్ వైఫల్యానికి ఇదే నిదర్శనం
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు



హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. నిరుటితో పోల్చితే క్రైం రేటు 22.5 శాతం, లైంగికదాడి ఘటనలు 28.94 శాతం పెరిగాయి..మొత్తంగా 2,945 కేసులు నమోదుకాగా, ఇందులో 82 శాతం బాలికలపై అఘాయిత్యాల ఘటనలే ఉండటం సిగ్గుచేటు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనమని ఆదివారం ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. అంబర్‌పేటలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య హత్యకు గురై నాలుగు నెలలు దాటినా కేసు పరిష్కారంకాలేదని, ఆరు నెలల క్రితం హత్యకు గురైన బీఆర్‌ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి కేసులో కూడా నిందితులపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని › 8వ పేజీలో

## పోలీస్ కుటుంబం ఆత్మహత్యాయత్నం



- ఆర్థిక ఇబ్బందులతో ఏఆర్ కానిస్టేబుల్ బలవన్మరణం › 8
- చికిత్స పొందుతున్న భార్యాపిల్లలు.. సిద్దిపేటలో ఘటన

**రాణా వద్దే ఉరేసుకున్న హెడ్‌కానిస్టేబుల్**

## పోలీస్ అన్నలూ.. ప్రాణాలు తీసుకోవద్దు

- సమస్య ఏదైనా.. దానికి చావు పరిష్కారం కాదు
- పనిఒత్తిడి, హామీలు అమలవకే వరుస విషాదాలు
- పోలీసుల సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం › 8
- పోలీస్ ఆత్మహత్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు

## రైతు కూలీలకు పైసలేవి భట్టీ?

- 28న రైతు కూలీలకు ఇస్తామన్న 'భరోసా' ఏది?
- తొలి విడుతగా ఒక్కొక్కరికి 6 వేలు వేస్తామని ప్రకటన
- చెప్పిన గడువు ముగిసినా ఖాతాల్లో పడని డబ్బులు
- ఇప్పటివరకు కూలీల లెక్క తేల్చని రాష్ట్ర సర్కార్
- భట్టివన్నీ ఉట్టిమాటలేనని విమర్శల వెల్లువ › 2




## సైన్స్ కోర్సుల్లో క్రెడిట్లకు కోత!

- 160 నుంచి 146కు తగ్గించే యోచన
- ఇదే విషయంపై ఉన్నత విద్యామండలి చర్చలు
- అన్ని వర్సిటీలకు కామన్ క్రెడిట్ విధానం › 10



## నో మిల్క్.. నో వెజిటబుల్స్ › 7

నేడు పంజాబ్‌లో రైతుల బంద్




యాచారం, కందుకూరు మండలాల్లో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తే తమ ప్రాంతాలన్నీ కాలుష్యమయం అవుతాయని ఆందోళన వ్యక్తంచేస్తూ నిరసనకు దిగిన రంగారెడ్డి జిల్లా కుర్మిద్ద గ్రామ రైతులు

# ఫార్మా.. గో బ్యాక్!

నినదించిన కుర్మిద్ద గ్రామ రైతులు.. ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ర్యాలీ

- రద్దు చేసేదాక మా పోరాటం ఆగదు
- అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి మాట మార్చిన కాంగ్రెస్
- ఆందోళనలు చేసి నేడు పదవులు రాగానే ముఖం చాటేసిన నాయకులు
- శ్రీధర్‌బాబు ఫార్మాసిటీ అంటుంటే.. సీఎం ఏఐసిటీ, ఫోర్త్‌సిటీ అంటున్నరు!
- ఫార్మా వ్యతిరేక పోరాట సమితి ఆగ్రహం
- కుర్మిద్ద గ్రామ రైతుల ఆధ్వర్యంలో ర్యాలీ

యాచారం, డిసెంబర్ 29 : ఫార్మాసిటీని రద్దు చేసే దాకా తమ పోరాటం తగదని రైతులు కదం తొక్కారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో ఫార్మా వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ తీశారు. 'ఫార్మా గో బ్యాక్' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, గద్దెనెక్కగానే మాట మార్చిందని రైతులు ధ్వజమెత్తారు. తమ వెంట ఉన్నట్టు నటించి గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్రలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు పదవులు రాగానే ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి మాట్లాడుతూ ఫార్మాసిటీ రద్దు కోసం రైతులు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుతో కలిగే నష్టాలపై రైతులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముచ్చర్లలోనే ఫార్మాసిటీ అంటూ ఇటీవలే మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారని, సీఎం › 2వ పేజీలో

# కాస్తు కాలమ్.. మళ్లీ కష్టకాలం

భూ..హారతి!

- 'అనుభవదారు' కాలమ్ తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- భూ భారతి చట్టంతో మళ్లీ పహాణీల్లోకి పేర్లు
- గత అనుభవాలతో హడలిపోతున్న రైతులు

హైదరాబాద్, డిసెంబర్ 29(నమస్తే తెలంగాణ): అనుభవదారు కాలమ్.. ఈ పేరు వింటేనే రైతుల్లో గుబులు మొదలవుతుంది. ముఖ్యంగా నిరక్షరాస్యులైన రైతులకు కాస్తు కాలమ్ అని చెప్తే హడలిపోతుంటారు. అనుభవదారు పేరుతో రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కి.. కొంతకాలానికి భూ యజమానిగా మారి రైతులను రోడ్డున పడేసిన ఘటనలు ఎన్నో జరిగాయి. పట్టా భూములకే కాదు ప్రభుత్వ, దేవాదాయ భూములకూ ఈ అనుభవదారు కాలమ్ పెద్ద శాపంగా › 2వ పేజీలో

## కేసీఆర్ ముందుచూపుతోనే ట్రిపుల్ ఆర్

- బీఆర్‌ఎస్ హయాంలోనే ఉత్తర భాగానికి అనుమతులు
- కేవలం టెండర్లు పిలిచి గొప్పలు చెప్పుకొంటున్న రేవంత్
- కేసీఆర్ ప్రభుత్వంపై మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ తగదు
- బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



*కేసీఆర్ హయాంలోనే ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగానికి అనుమతి లభించింది. దక్షిణభాగానికి సైతం గత ప్రభుత్వంలోనే ప్రణాళికలు జరిగాయి. ఎన్నికల కోడ్ రావడంతో నిలిచిపోయాయి. ఉత్తరభాగానికి టెండర్లు పిలవడం తమ గొప్ప అన్నట్టు కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉంది.*

*-బోయినపల్లి వినోద్‌కుమార్*

హైదరాబాద్, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దూరదృష్టి, ముందుచూపుతో రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్‌ఆర్) ఆలోచన చేశామని మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి వచ్చే పది జాతీయ రహదారులను అనుసంధానించేలా ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ రూపొందించామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంశంపై ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణామంత్రి నితిన్ గడ్కరీతో కేసీఆర్, తాను సహచర బీఆర్‌ఎస్ ఎంపీలతో కలిసి అనేక సందర్భాల్లో చర్చించామని, అనుమతులు పొందామని గుర్తుచేశారు. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్‌ఆర్) తరహాలో సుమారు 300 కిలో మీటర్ల మేర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ట్రిపుల్‌ఆర్ నిర్మిస్తే వేల కోట్ల తెలంగాణ ప్రజల ధనం ఖర్చవుతుందని నాడు కేసీఆర్ భావించారని తెలిపారు. తెలంగాణ ప్రజల సొమ్ము ఖర్చు కాకుండా, కేంద్ర నిధులతో రోడ్డు నిర్మించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. నాగ్‌పూర్, భూపాలపట్నం, భద్రాచలం, విజయవాడ, బెంగళూరు, బెల్గాం, ముంబై, నాందేడ్, మెదక్-పిట్లం, రాజీవ్ రహదారి.. ఇలా మొత్తం పది ముఖ్యమైన రహదారుల నుంచి వాహనాలు నగరంలోకి రాకుండానే గమ్యస్థానాలకు వెళ్లేలా హైవేల అనుసంధానంతో ట్రిపుల్‌ఆర్ నిర్మించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్, హైవేస్ (మోర్త్) అధికారులను › 3వ పేజీలో

# నాడు కరోనా.. నేడు కాంగ్రెస్

## రాష్ట్ర చరిత్రలో రెండోసారి ఆదాయ వృద్ధికి బ్రేకులు

- 2020లో కరోనాతో 7 శాతం తగ్గిన ఆదాయం
- కాంగ్రెస్ పాలనలో ఈ ఏడాది మళ్లీ అదే సీన్
- కేసీఆర్ పాలనలో ఏటేటా రెవెన్యూ రాబడి వృద్ధి
- తొమ్మిదేండ్లలో రెండున్నర రెట్లు పెరుగుదల
- కాంగ్రెస్ ఏలుబడిలో తొలి ఏడాదే మైనస్‌లోకి..
- అసంబద్ధ విధానాల ఫలితంగా ఆదాయ పతనం

› 2

